# విశ్రాంత ప్రదేశంలో వసతులు కరువు

**కొనకనమిట్ల పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మార్కాపురం నుండి పొదిలి వెళ్లే 565 జాతీయ రహదారి మార్గంలో కొనకనమిట్ల మండల పరిధిలోని మర్రిపాలెం గ్రామ సమీపంలోనీ విశ్రాంతి ప్రదేశంలో ఏర్పాటు చేసిన మూత్రశాలలు అధ్యాయానంగా తయారయ్యాయి.మూత్రశాల గదులకు ఏర్పాటు చేసిన తలుపులు విరిగిపోయి అసౌకర్యాలతో దర్శనమిస్తున్నా గుత్తేదారు పట్టి పట్టనట్లు ఉన్నట్లు పలువురు విమర్శిస్తున్నారు.రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు నైట్ టైం మూత్రశాలలు వినియోగించుకోవాలంటే ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతమంతా అంధకారం అలుముకుంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరి ముఖ్యంగా మూత్రశాలలు వినియోగించుకోవడానికి వెళ్లాలంటే చుట్టూ చిల్లకంపలతో




నిండిపోయి భయాందోళనకు గురవుతున్నట్లు తెలియచేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూత్రశాలలు వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి

## అర్జీదారులకు అధికారులు జవాబుదారిగా ఉండాలి -జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**ఒంగోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని,అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా,జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీ వరకుమార్, శ్రీ లోకేశ్వర రావు, శ్రీ కుమార్, శ్రీ సునీల్ కుమార్ల తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారని,వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా అర్జీల పరిష్కారతీరు ఉండాలన్నారు. అర్జీదారుల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు.అర్జీలు పెండింగ్, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కర తీరు ఉండాలన్నారు.జిల్లా అధికారులు వారి సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు.ముఖ్యంగా రెవిన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి ఎక్కువ సంఖ్యలో అర్జీలు వస్తుంటాయని,ఆ శాఖల అధికారులు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 227 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి శ్రీమతి వసుంధర, ఐసిడిఎస్ పిడి శ్రీమతి మాధురి,జడ్పీ సీఈవో శ్రీ బి. చిరంజీవి,డిపిఓ శ్రీమతి ఉషారాణి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ శ్రీనివాస రావు,సిపిఓ శ్రీ వేంకటేశ్వర రావు,హౌసింగ్ పిడి శ్రీ శ్రీనివాస ప్రసాద్,జిల్లా రిజిస్ట్రార్ శ్రీ బాలాంజనేయులు,డిఎం అండ్ హెచ్ఓ డా.సురేష్ కుమార్,పశుసంవర్ధక శాఖ జెడి డా.బేబి రాణి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేపు గ్రామ సభలు నిర్వహించాలి

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 30**




2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టే పనులను గుర్తించడానికి అక్టోబరు 2వ తేదీన గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూడికతీత పనులకు ప్రాధాన్యం తగ్గించి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా ప్రజల అభిప్రాయాలను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాస్తవ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. పనులు గుర్తింపుతో పాటు లేబర్ బడ్జెట్ రూపకల్పనపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన కేసులపై ఆయా కోర్టులలో సత్వరమే పిటిషన్లు వేయాలని కలెక్టర్ చెప్పారు. కంటెంప్ట్ కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ పత్రికలలో వచ్చిన వార్తలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతోపాటు రిజాయిండర్లు కూడా ఆయా పత్రికలకు పంపించాలని ఆదేశించారు. "మీకోసం" అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. నిర్దిష్ట గడువులోపు పరిష్కరించి అర్జీదారులకు సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని చెప్పారు. మండల స్థాయిలో అర్జీలను పరిష్కరించకుండా కలెక్టరేట్ ఫైలు పెండింగ్ ఉందంటూ తప్పుడు ఎండార్స్ మెంట్లు అర్జీదారులకు ఇస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు అవసరమైన సూచనలు, సలహాలు ప్రజలు ఇచ్చేలా అవగాహన కల్పించి సంబంధిత సర్వేలో వారంతా పాల్గొనేలా చూడాలని ఎం.పి.డి.ఓ.లకు కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ కనీసం 100 మందిని సర్వే చేసేలా పర్యవేక్షించాలని ఆమె దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డ్వామా పి.డి. జి. జోసఫ్ కుమార్, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, కోర్టు కేసుల నోడల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించ గలిగినప్పుడే

# సంతృప్తిని పొందుతాం

## ఏ.కే.యూ. ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 30**

చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించ కలిగినప్పుడే ఎవరికి వారు వ్యక్తి గతంగా సంతృప్తిని పొంద గలుగు తారని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. సోమవారం ఒంగోలు నగర శివార్లలో ఉన్న ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల ఆవరణలో " ఆంధ్ర ప్రదేశ్ యంగ్ థింకర్స్ ఫోరం " ఆద్వర్యంలో ' ఎన్.ఈ.పి -2020 దేశీయ విజ్ఞానం ' అనే అంశం మీద ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం విద్యా సంస్థలను బలోపేతం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టు కున్నాయని అన్నారు. భారతీయ విద్యా విధానంలో అనేక మెళకువలు ఉన్నాయని, వీటిని పిల్లలకు పాఠశాల దశ నుంచే అలవాటు చేసుకునే విధంగా చిన్నారులను సమాయత్తం చేయాలని చెప్పారు. ప్రజా జీవితంలో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయితీ లతో నిర్భయంగా, స్వేచ్ఛగా బ్రతక వలసిందేనని, ఇందు కోసం భారతీయులే ఏర్పాటు చేసుకున్న చట్టాలను ప్రజలు తప్పకుండా గౌరవాన్ని చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి తాను ఎంచుకున్న అభ్యసన అంశంలో పూర్తి స్థాయిలో పరిజ్ఞానం అభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క పౌరునికి దేశీయ విజ్ఞానం ఎంతో అవసరమని, అది ఎన్నటికీ కూడా రక్షణ కవచం లాగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశానికి ఇందిరా ప్రియదర్శిని లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నటరాజ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు ట్రిపుల్ ఐటీ కళాశాల సహాయ ఆచార్యుడు డాక్టర్ కే.వి.కృష్ణా రావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం అమలులో దేశీయ విజ్ఞానం ఈ ప్రయోజనకారిగా ఉంటుందని తమ ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ యంగ్ థింకర్స్ ఫోరం ప్రతినిధులు,లా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు తోబాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం సభికులు ఏ.కే.యూ.ఉపకులపతి ప్రొఫెసర్ మూర్తిని ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు.

# న్యాయం చేయాలని మృతదేహంతో

# స్టేషన్ ముందు ధర్నా













**ట్రాక్టర్, ఆటో ప్రమాదంలో మృతిచెందిన యువకుడు అశోక్**

**నాలుగు గంటలపైన స్తంభించిన ట్రాఫిక్**

**మృతదేహాన్ని స్టేషన్ లోనికి తీసుకెళ్లే యత్నం**

**పోలీసులతో వ్యాగ్వాదానికి దిగిన మృతుని బంధువులు**

**తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన గౌడపేరు అశోక్ చక్రవర్తి (13) అనే యువకుడు ఆదివారం రాత్రి జరిగిన ఆటో, ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్ర గాయాలై వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనితో ఆగ్రహించిన మృతుని బంధువులు, ఎస్.సీ సంఘాల నాయకులు మృతదేహాన్ని తీసుకువచ్చి స్టేషన్ ముందు ఉంచి న్యాయం చేయాలని, ట్రాక్టర్ ఓనర్ ని పిలిపించాలని ధర్నాకు దిగారు. దీనితో పాటు వీరు గుడ్లూరు నుండి కందుకూరు, కావలి వెల్లు ప్రధాన రహదారిని ద్విచక్రవాహనాలు, బారికేడ్లు అడ్డుపెట్టి ఎటువంటి వాహనాలు పోనివ్వకుండా నిరసనకు దిగడంతో సుమారు మూడు గంటలపైనే ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మృతదేహాన్ని తీసుకొని స్టేషన్ బయట నుండి లోపలికి తీసుకువెళ్లేందుకు మృతుని బంధువులు తీవ్ర ప్రయత్నాలు చేయగా, పోలీసులు దానికి ప్రతిఘటించడంతో కొంత సమయం ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. స్థానిక సీఐ మంగారావు ఆందోళనకారులతో పలుమార్లు మాట్లాడినప్పటికి వారు శాంతించలేదు. ట్రాక్టర్ ఓనర్ ఇప్పటివరకు స్పందించలేదని, అతనిని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రమాదం ఘటనకు సంబంధించి ట్రాక్టర్ డ్రైవర్ ను తీసుకువచ్చి, కేసు నమోదు చేయడం జరిగినదని, రెండు రోజుల సమయం ఇస్తే మీ సమస్యకు పరిష్కారంమార్గం చూపేందుకు చర్యలు తీసుకుంటానని సీఐ తెలిపినప్పటికీ ఆందోళనకారులు శాంతించలేదు. ధర్నా తీవ్ర రూపం దాల్చుతుండ టంతో కందుకూరు, కావలి కి చెందిన పోలీసులు కూడా గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. వివరాల లోనికి వెళితే రాజుపాలెం వద్ద ఆదివారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న ట్రాక్టర్, ఆటో ఢీకొనగా, ట్రాక్టర్ వెనుక ఉన్న గొర్రు ఆటో ఒకదానికొకటి తగిలి ఆటోలో కుడివైపు ఉన్న మృతుడు అశోక్ కాలు సగానికి కట్ అవ్వగా, మృతుడు తండ్రి కి తీవ్ర గాయాలు తగిలాయి. అశోక్ ను ఒంగోలు వైద్యశాలకు తీసుకువెల్లగా అక్కడ మృతిచెందాడు. మృతుడు తండ్రికి తీవ్ర గాయాలు కావడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ ఓనర్ స్పందించి సమాధానం చెప్పాలని మృతుని బంధువులు, ఎస్.సీ సంఘాల నాయకులు పట్టు బట్టడంతో ఈ ధర్నా తీవ్రరూపం దాల్చింది. చివరకు సుమారు ఏడు గంటల నుండి మృతుని తరుపువారు, ట్రాక్టర్ ఓనర్ తరుపు వారు పలు ధపాలుగా చర్చలు ప్రారంబించగా అవి రాత్రి 9 గంటల వరకు జరుగుతూనే ఉన్నాయి. అప్పటివరకు కూడా ట్రాఫిక్ ను వదలక పోవడంతో కావలి, కందుకూరు వెళ్లే ప్రయాణికులు కొన్ని గంటలపాటు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

## -మాసోత్సవ ముగింపులో పాల్గొన్న ఆనందబాబు







**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 30:**

చిన్నపిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహార లోపం లేకుండా జాగ్రత్తలు పాటించాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు న్యూట్రిషన్ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆనందబాబుపాల్గొని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,చిన్న పిల్లలకు అన్నప్రాసన, మహోత్సవాల లో ఆనందబాబు పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు పోషక ఆహారం ఇవ్వకపోతే ఏం జరుగుతుందో చిన్నపిల్లల తల్లులకు వివరించే బాధ్యత మీ మీద ఉందని ఆనందబాబు తెలిపారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ద్వారా చిన్నపిల్లలకు ఏ వయసులో ఏ ఆహారం ఇస్తే వారు ఎదుగుదల బాగుంటుందనేదిఈ ప్రాజెక్టు ఉద్దేశమన్నారు. పోషక ఆహారం సరిగా అందించలేక పోతే అనేక వైకల్యాలతో పిల్లల అభివృద్ధి దెబ్బ తినడమే కాకుండా వారి పిల్లల కూడా ఇలాంటి పోషకాహార లోప ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. వీటి గురించి ప్రతి ఒక్కరికి వివరించి వారిని చైతన్య పరచాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు మంచి పోక పోషక ఆహారం అందించే విధంగా అంగన్వాడి టీచర్లు పనిచేయాలన్నారు. పోషక ఆహారం ఎలా తయారీ చేయాలి స్టాల్స్ పెట్టి వివరించారు ఇలాగే ఉత్సాహంతో పనిచేసి పౌష్టిక ఆహార లోపం లేకుండా చూడాలని, అంగవైకల్యం బారిన పడకుండా ఈ రాష్ట్రంలో పిల్లల్ని చూడాలన్నారు. ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం కావాలన్నా కూడా అందిస్తామన్నారు.

# పొదిలి అంకాల పరమేశ్వరి ఆలయంలో భాస్కర్ ప్రత్యేక పూజలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

పొదిలి పట్టణంలోని అంకాల పరమేశ్వరి దేవాలయంలో సోమవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకులు గునుపూడి భాస్కర్ ప్రత్యేక పూజలు జరిపారు ముందుగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆహ్వాన పత్రికను దేవాలయంలో భాస్కర్ ఆవిష్కరించారు అనంతరం భాస్కర్ అంకాల పరమేశ్వరి దేవిని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మ హత్య



**బెస్తవారిపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 30:**

బేస్తవారిపేట మండలం శింగరపల్లి గ్రామంలో కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు ఆత్మహత్యకు పాల్పడి సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. సింగర పల్లి గ్రామానికి చెందిన కమూనూరి పెద్దరమణయ్య భార్య రమణమ్మ కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందింది. రమణమ్మ ను కాపాడేందుకు కుటుంబ సభ్యులు మండలంలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రమణమ్మ మృతి చెందినట్లుగా వైద్యులు పరీక్షించి నిర్ధారించారు. మృతురాలికి కుమారుడు మహారాష్ట్ర పూణేలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా,కూతురు బీటెక్ చదువుతున్నట్లు సమాచారం. రమణమ్మ మృతిపై బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పొదిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌గా అరుణ కుమారి



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

పొదిలి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా టి అరుణకుమారి నియమితులయ్యారు ఈ మేరకు ఆమె సోమవారం నాడు తన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ తమ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, నాటు సారా లాంటి వాటి పట్ల ఉక్కు పాదం మోపి అరికడతామని చెప్పారు అలాగే ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం రవాణా కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు తమ సర్కిల్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమ నిబంధనలను అమలు చేస్తామని అందుకు తాను గట్టి కృషి చేస్తానని ఎక్సైజ్ సీఐ అరుణకుమారి స్పష్టం చేశారు.

# నేడు రెడ్ క్రాస్ భవనంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 30**



చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా ఈరోజు ఉదయం 9.00 గంటల నుండి కావలి పట్టణంలోని రెడ్ క్రాస్ భవనం నందు పట్టణ స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ కు 25-8-2024 తేది న పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో 8,9, మరియు 10వ తరగతుల నుండి తరగతికి ఒకరు చొప్పున ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సెలెక్ట్ చేసి సంబంధిత పాఠశాలలు పంపుతారని అన్నారు. దాదాపు 40 ప్రభుత్వ మరియు ప్రైవేటుస్కూల్స్ నుండి ముగ్గురు విద్యార్థులు చొప్పున 120 మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని తెలియజేసినారు. పట్టణ స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అక్టోబర్ 27వ తేదీన జరగబోవు జిల్లా చెకుముకి టాలెంట్ టెస్ట్ కి ఎంపిక చేయబడతారని తెలిపారు.

# 36 గంటల దీక్ష చేపట్టిన స్వచ్ఛభారత్ కార్మికులు

*వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్.*

*మీకోసం కార్యక్రమంలో తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన స్వచ్ఛభారత్ కార్మికులు.*

*సమస్యను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తానని తాసిల్దార్ హామీ.*

*సోమవారం రాత్రి దీక్షా శిబిరంలోనే జాగరణ చేసిన పారిశుద్ధ కార్మికులు.*





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

తమకు అందవలసిన వేతన బకాయిలను వెంటనే అందించి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ కొమరోలు మండలంలోని 14 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా టెంటు వేసి 36 గంటల దీక్షను చేపట్టారు.కొమరోలు మండలంలోని 14 గ్రామపంచాయతీలలో దాదాపు 60 మంది స్వచ్ఛభారత్ కార్మికులు 2019 సంవత్సరం నుంచి పనిచేస్తున్నారు. వారికి చెల్లించవలసిన వేతనాలు 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి సర్పంచులు చెల్లించవలసి ఉన్నది. ప్రారంభంలో వేతనాల చెల్లింపులు సజావుగానే సాగాయి. అయితే ఇప్పటివరకు కేవలం 25 నెలలకు సంబంధించిన వేతనాలను మాత్రమే దశలవారీగా చెల్లించారని, ఇంకా తమకు దాదాపుగా 40 నెలల వేతనాలు అందవలసి ఉన్నాయని స్వచ్ఛభారత్ కార్మికులు తెలిపారు. వేతనాలు నిలిచిపోవడంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని , కుటుంబాల పోషణ కష్టతరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఉదయం వేళల్లో చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని ,సాయంత్రం వేళల్లో ఉదయం సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసే విధులను చేస్తున్నామని వారు చెప్పారు పగలంతా పారిశుద్ధ పనులు చేస్తున్నందువల్ల వేరే పనులకు వెళ్లలేకపోతున్నామని అయితే తమకు చెల్లించవలసిన వేతనాలను చెల్లించడంలో సర్పంచులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధులకు ,మండల స్థాయి అధికారులకు అర్జీలు సమర్పించినప్పటికీ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే వారి కరువయ్యారని వారు తెలిపారు .కావున తమకు అందవలసిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ స్వచ్ఛభారత్ కార్మికులు సోమవారం నుంచి మండల పరిషత్ కార్యాలయం ఎదుట 36 గంటలు దీక్షను ప్రారంభించారు.

సోమవారం రాత్రి కూడా దీక్షా శిబిరంలోనే జాగరణ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని కోరుతూ స్వచ్ఛభారత్ కార్మికులు సోమవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు .వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తాసిల్దార్ స్వచ్ఛభారత్ కార్మికులకు హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో నరసయ్యకు స్వచ్ఛభారత్ కార్మికులు వినతిపత్రం సమర్పించారు. స్వచ్ఛభారత్ కార్మికులు చేస్తున్న నిరసన పై ఎంపీడీవో నరసయ్యను వివరణ కోరగా, స్వచ్ఛభారత్ కార్మికులకు 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి సర్పంచులు వేతనాలు చెల్లించవలసి ఉన్నదని తెలిపారు .ఇటీవల గ్రామపంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయని, అయితే బకాయిలు మొత్తం ఒకే పర్యాయం చెల్లించాలని పరిశుద్ధ కార్మికులు డిమాండ్ చేస్తున్నారని, కానీ సర్పంచులు దశలవారీగా వారికి వేతన బకాయిలు చెల్లిస్తామని చెబుతున్నారని తెలిపారు. ఈ విషయమై స్వచ్ఛభారత్ కార్మికులు మాట్లాడుతూ తాము తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు మొత్తాన్ని ఒకే పర్యాయం చెల్లించాలని డిమాండ్ చేయడం లేదని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో మండలంలో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి .దీనితో ప్రజలు ఇబ్బందులు పడుతూ, అంటురోగాలను తలుచుకుంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే చర్యలు



**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

పట్టణంలోని 7, 9 వార్డులలో సోమవారం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు పర్యటించారు. వార్డులలో పారిశుద్ధ పనుల పనితీరును పరిశీలించారు. ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త బండిలో మాత్రమే చెత్తను వేయాలని, రోడ్లపై వేయకూడదని సూచించారు. వ్యాపారులు కూడా సహకరించాలని తెలిపారు. వార్డులలో మున్సిపల్ కులాయి ద్వారా సరఫరా అవుతున్న నీటిని పరిశీలించారు. కుళాయిల వద్ద మహిళలను నీటి సరఫరా పై ఆరా తీశారు.

# పొదిలిలో పౌష్టికాహార మాసోత్సవాలు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

పొదిలిలో సోమవారం నాడు పౌష్టికాహార మాస ఉత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ మాసోత్సవ కార్యక్రమాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఇక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనలో ఐసిడిఎస్ సిడిపిఓ సుధా మారుతి పాల్గొని అంగన్వాడి కార్యకర్తలు స్వయంగా తయారు చేసుకొని ప్రదర్శనలో ఉంచిన పౌష్టికాహారాలను పరిశీలించారు అలాగే గర్భవతులు, బాలింతలు ఎటువంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాలను సిడిపిఓ సుధా మారుతి వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్వైజర్లు సుభాషిని, సావిత్రి, ఝాన్సీ, సరిత, ప్రసన్న, అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకురాలు శోభారాణి, పొదిలి, కొనకనమిట్ల మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ వి ఎస్ కుమార్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తో సంపూర్ణ ఆరోగ్యం

## ముగిసిన పౌష్టికాహారం మాసోత్సవాలు



**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 30**

డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సోమవారం పౌష్టికాహారం మాసోత్సవాలు ముగింపులో భాగంగా కావలి పట్టణం పాతవూరులోని అంగన్ వాడీ కేంద్రంలో పోషకాహారాలపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారించుట గురించి గర్భవతులకు,బాలింతలకు, అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని, మహిళలు,గర్భవతులు, బాలింతలు, రక్తహీనత ఉన్న వారు వాటిని తీసుకోవాలని పేర్కొన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు రక్తహీనతను అధికమించడానికి ఐరన్ సిరప్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, అంగనవాడీ టీచర్లు రమణమ్మ ,జ్యోతి,సర్తాజ్, మహిళా సంరక్షణ కార్యదర్శి పవన కుమారి , గర్భవతులు , బాలింతలు , మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 30**

కృష్ణానది వరద ప్రభావిత ప్రాంతాలలోని చింతమోటు,పెసర్లంక, పెదలంక ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు దాతలు స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారు.విశ్రాంత చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కంటాక్స్- బివి గోపీనాథ్ ఐఆర్ఎస్ అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొడాలి లక్ష్మీకాంతరావు, మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్, పెసర్లంక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మహబూబ్ బాషా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వి సురేష్ కుమార్,పి శేఖర్ బాబు,టి శ్రీనివాసరావు,వి సత్యనారాయణ,వి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం సెప్టెంబర్ 30**

ప్రజా సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వర రావు, కుమార్, సునీల్ కుమార్ల తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారని, వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా అర్జీల పరిష్కారతీరు ఉండాలన్నారు. అర్జీదారుల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్, రీ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కర తీరు ఉండాలన్నారు. జిల్లా అధికారులు వారి సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు. ముఖ్యంగా రెవిన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి ఎక్కువ సంఖ్యలో అర్జీలు వస్తుంటాయని, ఆ శాఖల అధికారులు వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 227 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, ఐసిడిఎస్ పిడి మాధురి, జడ్పీ సీఈవో బి. చిరంజీవి, డిపిఓ ఉషారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, సిపిఓ వేంకటేశ్వర రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఎం అండ్ హెచ్ఓ డా. సురేష్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల ఐక్యత కోసం కలిసి నడుద్దాం

**ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా**

**అన్ని రంగాల్లో ముస్లింలు ముందుండాలి –షేక్ సత్తార్**



**ఉలవపాడు పెన్ పవర్, సెప్టెంబర్ 30**

ముస్లింల ఐక్యత కోసం అందరూ ఐకమత్యంతో పని చేయాలని ముస్లిం ఐక్యవేదిక కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా అన్నారు. సోమవారం ఉలవపాడు పెద్ద మసీదు మర్కస్ లో జరిగిన ముస్లిం ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ముస్లింల ఐక్యత కోసం అందరం కలిసి కట్టుగా పని చేద్దామని, వారి సామాజిక ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక స్థితిగతులు పై అవగాహన కల్పిద్దామని, అదేవిధంగా విద్య వైద్య రంగాలలో అవకాశాల కోసం కృషి చేద్దాం అని మర్కస్ లో జరిగిన సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక గౌరవ అతిధులు షేక్ రహీం భాయి, హ్యాపీ భాష, షేక్ నయీముల్లా ముస్లిం ఐక్యత కోసం పలు సూచనలు,సలహాలు చేశారు. ఉలవపాడు ముస్లిం పెద్దలు సత్తార్ బాయ్, కోటా అహ్మద్ భాయి, గౌస్ బాయి,అహమ్మద్ బాయ్ , ఖయ్యుంబాయి తదితరులు మాట్లాడుతూ ముస్లింలు పరిస్థితులపై ఐక్యవేదిక ముందుండి మాట్లాడి వారిని అని రంగాల్లో ముందుండేటట్టు కృషి చేయాలని అందుకు మండలంలోని ముస్లింలు అందరూ ఐక్యంగా కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమసీదు ఇమాములు, ముస్లిం పెద్దలు షేక్ హబీబుల్లా, షేక్ ఫయాజ్, మిలటరీ రియాజ్, బేగ్, ముబషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులచెరువు అభివృద్ధికి కృషి చేస్తా

**– శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**




**కనిగిరి ఆర్సీఇన్చార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

నాగులచెరువు అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం రెవిన్యూ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో నాగులచెరువును పరిశీలించారు. ఈసందర్భంగా నాగులచెరువు విస్తీర్ణం, ఎంత ఆక్రమణలకు గురైందో తదితర విషయాలను త్వరితగతిన తెలియజేయాలని అధికారులకు సూచించారు. నాగులచెరువును ఆక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. నాగులచెరువు ఆక్రమణలను తొలగించాలని అధికారులకు ఆదేశించారు. నాగులచెరువు ఆక్రమణలను తొలగించి వర్షపు నీటితో చెరువులను నింపితే కనిగిరి పట్టణంలోని కొత్తపేటలో నీటి ఎద్దడిని నివారించే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, షరీఫ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ కింగ్ యూనికార్న్




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం,నెల్లూరు సెప్టెంబర్ 30**

మార్కెట్‌లో హోండా మోటార్‌సైకిల్స్‌కి మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం దేశంలోనే ప్రముఖ బైక్ తయారీ సంస్థల్లో ఇదొకటిగా ఉంది. ఈ కంపెనీ ఇతర సంస్థల వాటితో పోల్చితే బైక్ ఆకర్షణీయమైన డిజైన్, ఫీచర్లు ఉండటంతో దేశీయ మార్కెట్‌లో ఈ కంపెనీ విక్రయించే బైక్స్, స్కూటర్లు ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. ప్రస్తుతం ఈ కంపెనీ లైనప్‌లో హోండా యూనికార్న్ కి మంచి డిమాండ్ ఉంది. ఈ బైక్ చాలా తక్కువ ధరతో భారీ డిజైన్, క్రేజీ లుక్‌ని కలిగి ఉంటుంది. ఈ బైక్‌కి సంబంధించిన గత నెల (ఆగస్టు) సేల్స్ రిపోర్ట్ వెల్లడి అయ్యింది. ఈ సేల్స్‌లో హోండా షైన్ స్థిరంగా రాణించింది. ఈ సేల్స్ వివరాలపై ఓ లుక్కేయండి.గత నెలలో హోండా యూనికార్న్ అమ్మకాలు స్వల్పంగా తగ్గాయి. హోండా యూనికార్న్ ఆగస్టు 2024 లో 31,451 యూనిట్లను విక్రయించింది. గత ఏడాది ఆగస్టులో 31,473 యూనిట్లు సేల్ అయ్యాయి. గత ఏడాది అమ్మకాలతో పోలిస్తే 0.7 శాతం క్షీణించింది. అయితే ఇదేమి తక్కువ కాదు. ఈ నెల పండుగ సీజన్ ఉండటంతో అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.ఇక ఈ హోండా యూనికార్న్ 162.71 సీసీ ఎయిర్-కూల్డ్ ఫ్యూయల్-ఇంజెక్టెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 12.91 పీఎస్ గరిష్ట శక్తిని 14.58 ఎన్ ఎం గరిష్ట టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్‌లో 5-స్పీడ్ గేర్ బాక్స్ జతచేయబడి ఉంటుంది. మైలేజీలోనూ ఈ బైక్ తోపు అని చెప్పవచ్చు. ఇది లీటరుకు 60 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఈ బైక్ ధర రూ. 1.11 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా ఉంది. కస్టమర్లకు ఆన్ రోడ్ సుమారు 1.45 లక్షలు పడుతుంది.హోండా యూనికార్న్ మెటాలిక్, మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, మరెన్నో ఆకర్షణీయమైన కలర్ ఆప్షన్స్‌తో లభిస్తుంది. అనలాగ్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, ఇంజిన్ కిల్ స్విచ్, సైడ్ స్టాండ్ ఇంజిన్ కటాఫ్ ఫంక్షనాలిటీ, సింగిల్ ఛానల్ ఏబీఎస్ (యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్) వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఈ హోండా యూనికార్న్ ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్క్, వెనుక భాగంలో మోనోషాక్ సస్పెన్షన్ సెటప్ ఉన్నాయి.బ్రేకింగ్ కోసం ముందు భాగంలో 240 మిమీ డిస్క్, వెనుక వైపున 130 మిమీ డ్రమ్ బ్రేక్ ఉన్నాయి. 139 కిలోల బరువు ఉండే ఈ మోటార్ సైకిల్‌లో 13 లీటర్ల ఫ్యూయెల్ ట్యాంక్‌ని అమర్చారు. ఈ 187 మిమీ బైక్ గ్రౌండ్ క్లియరెన్స్, 798 మిమీ సీటు ఎత్తుని కలిగి ఉంటుంది. ఈ బైక్ బజాజ్ పల్సర్ 150, టీవీఎస్ అపాచీ ఆర్ టి ఆర్ 160 వంటి మోడళ్లకు గట్టి పోటీనిస్తుంది.టీవీఎస్ అపాచీ ఆర్టిఆర్ 160 బైకులో 159.7సీసీ ఎయిర్ కూల్డ్ సింగిల్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 16.04 శక్తిని, 13.85 ఎన్ ఎం గరిష్ట టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. హోండా మోటార్ సైకిల్ నుంచి హోండా యాక్టివా టాప్‌లో కొనసాగుతోంది. అంతే కాకుండా డియో స్కూటర్లు కూడా గట్టి పోటీని ఇస్తున్నాయి. బైక్ అమ్మకాల్లో షైన్ మోడల్ కీలకంగా ఉంది.

## నూకసానికి శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 30**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు కోటపాటి జనార్దన్ రావు విజయవాడలో టూరిజం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూకసాని బాలాజీని ఘనంగా సన్మానించారు. ఇంకా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని బాలాజీకి కోటపాటి జనార్దన్ రావు శుభాకాంక్షలు తెలిపారు.



## నూతనంగా వీఆర్ఓ ని నియమించండి మండల తాసిల్దార్ కు టేకుమంద గ్రామస్తులు వినతిపత్రం

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలంలోని టేకుమంద గ్రామ పంచాయతీ కి గతంలో పనిచేస్తున్న వీఆర్వో రాజ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా వీఆర్వో లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామని సోమవారం ఎంపీడీవో ఆవరణలో గ్రీవెన్స్ డే సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కు టేకుమంద గ్రామస్తులు మనీ. చిరంజీవి. సుబ్బయ్య. రెడ్డప్ప. బాబు. పలువురు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్వరలో టేకుమంద గ్రామానికి వీఆర్వో ని నియమిస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లంక గ్రామాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

వాసవి క్లబ్ గుంటూరు రాయల్ మరియు వాసవి క్లబ్ వెల్లటూరు వారు స్థానిక ఉన్నత పాఠశాల లో లంక గ్రామాల బాల,బాలికలకు సివిల్ దుస్తులు అందించా రు.గుంటూరు ప్రెసిడెంట్ మరియు పాఠశాల పూర్వ విద్యార్థి మల్లీశ్వరి సివిల్ డ్రెస్ ను అందజేశారు.ఈ కార్యక్రమములో పాఠశాల హెచ్ ఎం అరుణకుమారి ఐపిసి నంబూరు నాగభూషణం,బొలిశెట్టి శ్రీనివాసరావు,నాగళ్ళ ఆంజనేయులు,అన్నవరపు వెంకటేశ్వరరావు, కేవెస్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పలు దేవాలయాల్లో దామచర్ల సత్య ప్రత్యేక పూజలు






**కొండపి పెన్ పవర్, సెప్టెంబర్ 30**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య కు అవకాశం కల్పించిన నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో దామచర్ల సత్య పాల్గొన్నారు. మొదటగా తన పెదనాన్న, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తల్లిదండ్రులైన దామచర్ల వెంకట కృష్ణారావు - రత్తమ్మ లను టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో కలసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. తరువాత గ్రామంలోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి వారిని దర్శించుకొని అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజలు సత్య పాల్గొన్నారు. ఆ తర్వాత జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో దామచర్ల సత్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు దామచర్ల సత్య కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారి దామచర్ల సత్యకు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు. ఆ తర్వాత పొన్నలూరు మండలం చెన్నిపాడు గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవస్థానంలో పరమశివుడు కు అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య ను తాళమేళాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, దామచర్ల కుటుంబ అభిమానులు సత్య వెంట ఉన్నారు.

# బేస్తవారిపేటలో పోషణ మహోత్సవాలు ముగింపు సమావేశం

## అంగన్వాడి సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**



స్త్రీశిశు సంక్షేమ శాఖ బాపట్ల జిల్లా వారి ఆదేశాల మేర, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అమృతలూరు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో సహాయకులు(ఆయా) పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చని అమృతలూరు ప్రాజెక్ట్ అధికారి జి విజయలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా భట్టిప్రోలులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ వేమూరు మండలం వేమూరు(5)ఓసి ఆయా పోస్టు ఖాళీగా ఉన్నదని, పెరవలిపాలెం(3)యస్ సి ఆయా పోస్టు, కొల్లూరు మండలం జువ్వలపాలెం(2)లో యస్ సి ఆయా పోస్టు, భట్టిప్రోలు మండలంలో భట్టిప్రోలు(5)బిసి బి ఒక పోస్టు,పల్లెకోనలో (2) బి సి ఏ ఒక పోస్టు, కోళ్ల పాలెం (2) లో ఎస్ సి ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన వారు అక్టోబర్ 10వ తేదీ లోపు అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పని వేళలలో దరఖాస్తులు అందించాలని ఆమె తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

తిరుమలలో కొలువైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు. వారితో పాటు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్, కుమారుడు దివ్యేష్ రెడ్డి డా., మధుసూదన్ రెడ్డి, అంబవరం శ్రీనివాస రెడ్డి, నంది శ్రీను, సురేష్ రెడ్డి, దూదేకుల దస్తగిరి బొర్రా రాఘవేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సంబరాలు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ సెప్టెంబర్ 30**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోనిఇండియన్ హైస్కూల్ నందు చెకుముకి సైన్స్ సంబరాలు పరీక్ష సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఇండియన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ షేక్ చిన్న పీరా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాల పరీక్ష ఉపకరిస్తుందన్నారు. ప్రజల్లోని మూఢనమ్మకాలను పారద్రోలేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. ఇండియన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో చెకుముకి సంబరాలు వంటి పరీక్షల్లో పాల్గొనడం వల్ల సైన్స్ పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దగ్గుల రవీంద్రారెడ్డి, బోటుకు యల్లరావు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు కంచర్ల రాఘవ, చల్లా బిందు, అరుణ , మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 13న అంజుమన్ శాశ్వత సభ్యుల సమావేశం

**పొన్నూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

పొన్నూరు అంజుమన్ శాశ్వత సభ్యుల సమావేశం అక్టోబర్ నెల 13న పట్టణంలోని ఏపీజే అబ్దుల్ కలాం షాది ఖానాలో నిర్వహించనున్నట్లు శాశ్వత సభ్యుడు మౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే సమావేశంలో అంజుమన్ కమిటీ లైఫ్ మెంబర్స్ అందరూ హాజరు కావాలని కోరారు.



**బేస్తవారిపేట,పెన్ పవర్ సెప్టెంబర్ 30:**

బేస్తవారిపేట మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో సోమవారం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ



ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వారి పేట ఇన్చార్జి ఐసిడిఎస్ అధికారిని షేక్ నిలోఫర్ బేగం మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు సమతుల్య ఆహారాన్ని ప్రతిరోజు తినాలని మనం తినే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పాలు మరియు గుడ్లు ఉండేలా చూసుకోవాలని తెలిపారు.ముఖ్యంగా చిరుధాన్యాలను మనం తినడం వలన పోషక విలువలు ఎక్కువగా గర్భిణీ స్త్రీలకు బాధితులకు ఎంతో ఉపయోగకరమన్నారు. చిరుధాన్యాలు తినడం వలన వాటి ప్రయోజనాల గురించి వివరించారు. ఎంపీడీవో ఏవి రంగనాయకులు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు అధికంగా ఆహారం తీసుకోవడం వలన రక్తహీనత బారిన పడకుండా ఉంటారని




సూచించారు. మండల తహసిల్దార్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషక మహోత్సవాలు నిర్వహించడం వలన గర్భవతులు బాలింతలకు తెలియని విషయాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు అంగన్వాడి కేంద్రాలు సరఫరా చేస్తున్నాను పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. వైసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల స్టాల్స్ ను ఎంపీడీవో రంగనాయకులు,ఎంఆర్ఓ జితేంద్ర కుమార్, ఎంఈఓ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు విజయలక్ష్మి ,నాగ చెంచులక్ష్మి. గాలెమ్మ. అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు, రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ సలీం, మండల సర్వేయర్ ఆంజనేయులు సేవలు మరువరానివి

**బదిలీపై వెళుతున్న డిప్యూటీ తాసిల్దార్, ఈ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ,**
**మండల సర్వేయర్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన తాసిల్దార్, కార్యాలయ సిబ్బంది.**
**ధన్యవాదాలు తెలిపిన డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు,**
**రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం ,మండల సర్వేయర్ ఆంజనేయులు.**



**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**

బదిలీపై వెళ్తున్న కొమరోలు డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు, ఈ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీం ,మండల సర్వేయర్ ఆంజనేయులు ను సోమవారం కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు విఆర్ఏలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బేస్తవారిపేట తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తున్న షేక్ సలీం ను 2023లో డిప్యూటేషన్ పై కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయానికి రీ సర్వే డిప్యూటీ తాసిల్దారిగా నియమించారు. దీనితో సున్నిత మనస్కుడు సౌమ్యునిగా పేరుపొందిన సలీం కొమరోలు మండలంలో నిర్వహించిన రీ సర్వే కార్యక్రమాలలో చురువుగా పాల్గొని ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చారు. అంతేకాక రెవెన్యూ రికార్డులపై సంపూర్ణ అవగాహన ఉండటంతో గతంలో తాసిల్దారుగా పనిచేసిన రమాదేవికి ,ప్రస్తుత తాసిల్దారుగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మికి పూర్తి సహకారాలు అందించారు.డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు గత ఎనిమిది మాసాలుగా కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గాను ,ఎఫ్ఎసి తాసిల్దారుగా విధులు నిర్వహించారు .గత మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా ,సమర్థవంతంగా నిర్వహించి కొమరోలు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టడమే కాకుండా , వ్యక్తిగతంగా మంచి గుర్తింపు పొందారు .ఇటీవల కొమరోలుకురెగ్యులర్ తాసిల్దార్ గా భాగ్యలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా మల్లికార్జున్ నాయుడును ఎర్రగొండపాలెం కు బదిలీ చేశారు .అలాగే కొమరోలు మండల సర్వేయర్ గా మండ్ల ఆంజనేయులు గత 13 సంవత్సరాలుగా విధులు నిర్వహించారు .మధ్య మధ్యలో డిప్యూటేషన్ పై ఇతర మండలాలకు వెళ్లినప్పటికీ దీర్ఘకాలంగా కొమరోలు మండలంలోని పనిచేస్తూ మండల ప్రజలకు సేవలు అందించారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆంజనేయులు ను జిల్లా కలెక్టర్ గిద్దలూరులోని తాసిల్దార్ కార్యాలయానికి బదిలీ చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి, డిప్యూ ,కార్యాలయ సిబ్బంది, మల్లికార్జున నాయుడు, షేక్ సలీం, ఆంజనేయులను శాలువా ,పూల మాలలు ,జ్ఞాపికాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు . కొమరోలు మండలంలోని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సన్మానించారు .ఆ సందర్భంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డిప్యూటీ తాసిల్దారు మల్లికార్జున నాయుడు, మండల సర్వేయర్ ఆంజనేయులు సేవలు మరువరానివని, మండలానికి విశేష సేవలు అందించారన్నారు. సుదీర్ఘ అనుభవం గల అధికారులు బదిలి పై వెళ్ళటం తమకు ఒక విధంగా లోటు అని ,అయితే ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని అన్నారు . తమ సేవలను గుర్తించి తమకు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి కార్యాలయ సిబ్బందికి వీఆర్వో వీఆర్ఏలకు సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలిపారు.ఆ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు పెద్ద దేవా నాయక్, రంగనాయకులు, శ్రీవిద్య, కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి, ఎలక్షన్ డేటా ఆపరేటర్ రాజ్యలక్ష్మి, మండల విఆర్వోల సంఘం, అధ్యక్షుడు వీరయ్య వీఆర్వోలు రమణారావు ,నాయబ్ రసూల్ , పాండు ,మాలకొండయ్య ,ఓబుల పతి నాయుడు, శ్రీను, ఆర్ వి రమణ, వెంకటేశ్వర్లు రత్నస్వామి, మస్తాన్ ,ప్రశాంతి తో పాటు వీఆర్ఏలు రాజేశ్వరి, పోలమ్మ, హబీబా, మరియు జ్యోతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టర్ అవార్డు అందుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

**హైదరాబాదులోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు యాదవ్కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసిన ఆసియా వేదిక కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రతినిధులు.**
**ధన్యవాదాలు తెలిపిన వెంకటేశ్వర్లు యాదవ్**
**గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అభినందిస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యావేత్తలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 30**




అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ సోమవారం గౌరవ డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. అమ్మ ఫౌండేషన్ చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఆసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీస్ అకాడమీ ,స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా సంయుక్తంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనగిరి వెంకటేశ్వర్లు యాదవ్ కు ఇటీవల గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రకటించారు .ఆ మేరకు హైదరాబాదులోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రతినిధులు మరియు డాక్టర్ ఆకుల రమేష్ తదితరులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు .గత పది సంవత్సరాలుగా అమ్మ ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదలు, నిరుపేదలు ,బలహీన బడుగు వర్గాలు వికలాంగులు వితంతువులు పేద విద్యార్థుల తోపాటు వృద్ధులు ,అంధత్వంతో బాధపడే వారికి సేవలు అందించి ఆదుకుంటున్నారు .దీనితో రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఫౌండేషన్ పలువురితో అభినందనలు, ధన్యవాదాలు అనుకుంటున్నది. సామాజిక రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు .అమ్మ ఫౌండేషన్ గత 10 సంవత్సరాలుగా చేస్తున్న విశేష సామాజిక సేవను గుర్తించిన ఆసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తదితర సంస్థలు సంయుక్తంగా వెంకటేశ్వర్లు యాదవ్ కు గౌరవ డాక్టరేట్ అవార్డును సోమవారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానం చేసి అభినందించారు . వెంకటేశ్వర్లు యాదవ్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు లభించడం పట్ల గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,పలువురు టిడిపి నేతలు, నియోజకవర్గంలోని విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ,స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, అమ్మ ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్ తో పాటు ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ,హసనాపురం గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. తనకు గౌరవ డాక్టరేట్ అవార్డు లభించడం సంతృప్తిగా ఉన్నదని, రాబోవు రోజులలో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు.

## క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన విద్యాశాఖ అధికారులు





**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 30**

కావలి మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో చదివే 8,9,10, తరగతుల విద్యార్థులకు ఈనెల 28వ తేదీన నిర్వహించిన వరల్డ్ స్పేస్ వీక్ 2024 క్విజ్ పోటీలలో మొదటి మూడు ప్లేస్ లలో ఎంపికైన విద్యార్థుల అందరికీ సోమవారం మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి నందు ఎంఈఓ లు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించారు. అనంతరం మూల్యాంకనం చేసి మొదటి ,రెండవ, మూడవ స్థానములను ప్రకటించడం జరిగింది. మొదటి స్థానం ఓల్డ్ టౌన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల కు చెందిన కౌనిన్ మసీరా, రెండవ స్థానం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ కు చెందిన హారిక, మూడవ స్థానం స్కూల్ కు చెందిన వెంకట కిషోర్ గెలుపొందినట్లు ప్రకటించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు పోటీలలో గెలుపొందిన విజేతలకు శాస్త్రవేత్త పుస్తకాలను బహుమతులు అందజేయడం జరిగింది.

## శీరస్త్రాణం తలకు కాదు భారం .. తలకు రక్షణ కల్పిస్తుంది ప్రాణాన్ని కాపాడుతుంది



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 30:**

వాహనదారులు ప్రతి ఒక్కరు శీరస్త్రాణం ధరించాలి. బాపట్ల పోలీస్ సబ్ డివిజనల్ అధికారి రామాంజనేయులు వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంతోపాటు శీరస్త్రాణం ధరించి వాహనాన్ని నడపడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు.బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు ప్రాణాలు కోల్పోకూడదని, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని డిఎస్పి తెలిపారు. ఇప్పటికే జరుగుతున్న చాలా ప్రమాదాలలో వాహనదారులు తలకు గాయాలయి మరణిస్తున్నారని ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఎప్పటికి అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పటికే శీరస్త్రాణం పై అనేక కళాశాలలో ప్రధాన రహదారులలో ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మహమ్మద్ జాని, రూరల్ సీఐ లు హరికృష్ణ, గంగాధర్ ఉన్నారు.

## గిద్దలూరు ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన జయరావు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 30**



గిద్దలూరు సర్కిల్ ఎక్సైజ్ సిఐగా జయ రావు సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన తిరుపతి జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం గిద్దలూరు సర్కిల్ ఎక్సైజ్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన జయరావుకు సిబ్బంది పరిచయం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 46 వినతులు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 30:**
ఫిర్యాదీదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదుదారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి సమస్యలను స్వయంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. సమస్యలు క్షుణంగా విని అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబందిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం కొరకు పోలీస్ స్టేషన్ల కార్యాలయాలకు వచ్చే పిర్యాదుదారులతో పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ రోజు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆర్ధిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో మొత్తం 46 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నలసానిపల్లె పాఠశాలకు త్రాగునీటి ట్యాంక్ బహుకరణ



**పలమనేరు సెప్టెంబరు 30,(పెన్ పవర్):**
నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలంలోని కీలపట్ల పంచాయతీ, నలసానిపల్లి గ్రామం నందు ప్రభుత్వ పాఠశాలకు దాతలు త్రాగునీటి ట్యాంక్ అందించారు. ఇందులో పలమనేరు పట్టణానికి చెందిన నాగమణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీపురం సీతారామయ్య మరియు రూరల్ మండలం కొలమాసనపల్లె గ్రామానికి చెందిన రత్నాభయో లైఫ్ యాజమాన్యం గంగిరెడ్డి రత్నారెడ్డి దంపతుల సంయుక్త సహాయంతో వెయ్యి లీటర్ల నీటిట్యాంకును పాఠశాలకు బహుకరించారు. ఈసందర్భంగా దాతలను పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళల వేధింపుల నివారణ కమిటీ సభ్యురాలుగా గుమ్మడి సుశీల నియామకం

**శాంతినికేతనం మహిళా మండలి**

**అధ్యక్షురాలు గుమ్మడి సుశీలకు అభినందనల వెల్లువ**

**వేటపాలెం, సెప్టెంబర్ 30,పెన్ పవర్**



బాపట్ల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు, జిల్లా కలెక్ట రేట్లో, ఇతర ప్రభుత్వ కార్యాల యాల్లో, మహిళల పై జరుగు వేధింపుల నివారణకు, ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన కమిటీ లో, వేటపాలెం మండల వాసి గుమ్మడి సుశీలకు స్థానం దక్క టం పట్ల, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకటసుబ్బా రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, చీరాల నియోజకవర్గ పరి ధిలోని వేటపాలెం మండలం, పందిళ్లపల్లి వాసి, శాంతినికేత నం మహిళా మండలి అధ్యక్షు రాలు గుమ్మడి సుశీలని, మహి ళా కమిటీలో సభ్యురాలిగా నియమించడం అభినందనీ యమన్నారు. దాదాపుగా 30 సంవత్సరాల నుండి, మహిళ ల అభివృద్ధి యే ధ్యేయంగా, విశేష కృషి చేస్తున్న ఎన్జీవో సంస్థ, శాంతినికేతన్ మహిళా మండలి అధ్యక్షురాలైన సుశీల ని గుర్తించి, ప్రభుత్వ కార్యాల యాలలో, జిల్లా కార్యాలయం లో జరిగే, అంతర్గత మహిళా సమస్యల పరిష్కారానికి, కృషి చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి శ్రీధర్ , ఐక్య దేవాంగ కమిటీ గౌరవాధ్యక్షులు బాబు, రోటరీ మాజీ అధ్యక్షులు మోహన్ రా వు, మాజీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షు లు నున్నా శివప్రసాద్ తదిత రులు సుశీలని అభినందించా రు.తనను నియమించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కి, సుశీల కృతజ్ఞతలు తెలియజే శారు.

## ఆక్రమణల తొలగింపు పనులను పరిశీలించిన: మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30**
పట్టణంలోని కస్తూరిబాయ్ రోడ్డు గాంధీ పార్క్ రోడ్ లోని ఆక్రమణలు,కాలువల పూడికతీతలను.పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫాని ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ,సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కరించడంలో

# బహుజన సమాజ పార్టీకీలకపాత్ర

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 30:**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టరేట్ నందు మరియు బాపట్ల జిల్లా ఎస్పీ కిపలు సమస్యల మీద అర్జీయడం జరిగినది. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ గుదే రాజారావు మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ హెడ్ క్వార్టర్, మరియు జిల్లా హెడ్ క్వార్టర్, అయినటువంటి బాపట్ల టౌన్ నందు రైలు పేట, ఎం ఆర్ నగర్, ఉప్పరపాలెం, బేతనీయ కాలనీ, రెండు జగనన్న కాలనీలు, గంగపుత్ర కాలనీ, శారద పుర కాలనీ,ఉప్పరపాలెం, బృందావన కాలనీ, బావ రాజ్ తోట,పార్క్ బజార్, క్రిస్టియన్ పేట, కొన్ని వార్డులు కలుపుకొని రైల్వే ట్రాక్ అవతలగా ఉన్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి సిబ్బందిని కూడా పెంచవలసిందిగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కోరడమైనది. కాగిత కోటేశ్వరావు మాట్లాడుతూ వివేకనంద కాలనీలో ఉన్న గిరిజన సంక్షేమ హాస్టల్ లో ఉన్న హాస్టల్ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు




సమస్యలు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించి హాస్టల్ వార్డెన్ ని సస్పెండ్ చేయవలసిందిగా కోరారు.

# మున్సిపల్ సమావేశంలో అన్ని అంశాలకు ఆమోదం



**పలమనేరు సెప్టెంబర్ 30,(పెన్ పవర్)**
పలమనేరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన సాధారణ సమావేశంలో అన్ని అంశాలకు ఆమోదం తెలిపారని మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఏదేని సమస్యలుంటే సంబంధిత కౌన్సిలర్లు చొరవ తీసుకొని సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేందుకు తోడ్పడాలన్నారు. కౌన్సిలర్లు నాగరాజు, కోదండరామయ్య, మురళీకృష్ణ లు మాట్లాడుతూ.. భజంత్రీ వీధిలో బోరులో త్రాగునీరు ఉన్నా వాటిని మరమ్మత్తులు చేపట్టలేదని అన్నారు. ఇదేవిధంగా 13వ వార్డులో మరో బోరు కూడా మరమ్మత్తులకు ఇప్పటికీ నోచుకోలేదన్నారు. పట్టణంలోని వీధిలైట్లు అక్కడక్కడ పనిచేయకపోవడంతో కొన్నిచోట్ల అంధకారంగా మారిందన్నారు.ఎంపీ గ్రాండ్స్ ఎందుకు పెట్టలేదని,తద్వారా పనులు ఎందుకు చేపట్టలేదని,కాంట్రాక్టర్ ను ఎందుకు ఏర్పాటు చేయలేదని, ఈనిధులు ద్వారా పలమనేరు మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందని వీటిని ఎందుకు సద్వినియోగం చేసుకోలేదని ప్రశ్నించారు.అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ తోడ్పాటు అందించాలని ఆమె కోరారు.

### వరదభాధిత సేవకులకు సన్మానము

అలాగే ఇదే సమావేశంలో విజయవాడ వరద బాధితుల కోసం పలమనేరు మున్సిపాలిటీ నుండి పారిశుధ్య పనులు కోసం వెళ్లి వచ్చిన 28మంది పారిశుధ్య కార్మికులు మరియు అధికారులకు దుశ్శాలువ కప్పి పూలమాలలు వేసి నూతన దుస్తులను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

## గాంధీ జయంతి రోజున కాంగ్రెస్ పార్టీ వినూత్నమైన నిరసన

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 30**
మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వచ్చే నెల రెండవ తేదీ మహాత్మా గాంధీ విగ్రహా లకు వినతి పత్రాలు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా చెప్పారు సోమవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లోని మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం వినూత్నమైన



రీతిలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని సైదా తెలిపారు భారతదేశాన్ని మత విద్వేష పూరిత, అహంకార పూరిత పాలనకు వ్యతిరేకంగా, బిజెపి మతోన్మాదుల నుండి భారతదేశాన్ని కాపాడమని, రాజ్యాంగాన్ని రక్షించమని కోరుతూ నినాదాలు ఇస్తూ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని సైదా వివరించారు కావున అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు, సమాజ హితాన్ని కోరే వ్యక్తులు, సంఘాలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ చేపట్టే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని సైదా కోరారు.

## పోషకాహార మాసోత్సవములు

# ముగింపు సభ ర్యాలీ

**దొనకొండ సెప్టెంబర్ 30 పెన్ పవర్**
మండల కేంద్రంలో అంగనవాడి కేంద్రం రెండు లో సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని, యాక్టివ్ సూపర్వైజర్ కే ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు పోషకాహార మాస ఉత్సవములు ముగింపు సభ జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిడిపిఓ సిహెచ్ భారతి ఆదేశాల మేరకు ఈ సభను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. మండలంలోని 63 అంగన్వాడి కేంద్రాలలో ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు పోషకాహార మాస ఉత్సవాలు విజయవంతంగా జరిగినవి. పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు విలువలతో కూడిన పోషకాహారం అందించాలని ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈ నెల మొత్తం అందరికీ అవగాహన కల్పించడం జరిగింది తెలిపారు. తదుపరి అంగన్వాడి కేంద్రం నుండి బివి పురం వరకు ర్యాలీ




నిర్వహించారు. పోషకాహార మహోత్సవములు విజయవంతం చేసినందుకు అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు ప్రజాప్రతినిధులకు సర్పంచ్లకు ఎంపిటిసి లకు తల్లులకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీడీవోగా వసంత నాయక్ బాధ్యతల స్వీకరణ

**పుల్లల చెరువు**

**పెన్ పవర్ సెప్టెంబర్ 30**



పుల్లల చెరువు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా వి వసంత నాయక్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. దొనకొండ ఎంపీడీవోగా పనిచేస్తున్న వసంత నాయక్ సాదారణ బదిలీలో భాగంగా పుల్లల చెరువుకు వచ్చానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న ఏవో మరియదాసు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ఎంపీపీ కందుల వెంకటయ్య,కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోను కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు

# తహసీల్దారును సత్కరించిన ప్రెస్ క్లబ్ అసోషియోషన్



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 30**
యర్రగొండపాలెం మండల నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన అల్లారి బాలకిశోర్ ను సోమవారం ప్రెస్ క్లబ్ అసోషియోషన్ సభ్యులు కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు తహశీల్దారుతో మాట్లాడుతు వెనుకబడిన యర్రగోండపాలెం మండలంలో పేదల భూ సమస్యలు చాల ఉన్నాయని, అనేక మంది వారి భూ సమస్యల పరిష్కారం కోసం కార్యలయం చుట్టు ప్రదిక్షణలు చేస్తున్నారని,వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన దృష్టికి తెచ్చారు.తహశీల్దారు మాట్లాడుతు పేదల పక్షంగా,ప్రభుత్వ ఆదేశాల మేరకు తాను పని చేస్తానని ,జర్నలిస్టుల సహకారం ఉండాలని అన్నారు. మండల ప్రజలు తమ గ్రామాలలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు అబ్రహం ప్రకాష్ ,సయ్యద్ షాబీర్ హుసేన్ ,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ ,ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్ ,కృపాధానం,సహాయకార్యదర్శి చేకూరిచంద్రశేఖర్ ,కోశాధికారి పొట్టిరవి,మీడియా ఇన్ చార్జ్ రమేష్ ,కార్యవర్గసభ్యులు నాసరయ్య,చంద్రాకర్ , రాము, తదితరులు పాల్గోన్నారు.

## నేషనల్ కాపు యూత్ ప్రెసిడెంట్‌గా పూల చైతన్య,ప్రధాన కార్యదర్శిగా ఆకుల గజేంద్ర నియామకం



**పలమనేరు సెప్టెంబరు 30,(పెన్ పవర్)**
జాతీయ కాపు సంఘం నేషనల్ యూత్ ప్రెసిడెంట్ గా పలమనేరు పట్టణానికి చెందిన పూల చైతన్య మోహన్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆకుల గజేంద్ర ను నియమిస్తున్నట్లు జాతీయ కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా జాతీయ యువఅధ్యక్షులుగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పూల చైతన్య మోహన్ మరియు ఆకుల గజేంద్రలు జాతి అభ్యున్నతి కోసం అలుపెరగకుండా పోరాడతా మని, ఇంతటి గొప్పఅవకాశం ఇచ్చిన జాతీయ,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఇరువురుని పలువురు కాపు సంఘం నాయకులు,పట్టణ ప్రముఖులు అభినందించారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**భట్టిప్రోలు, పెన్ పవర్, సెప్టెంబర్ 30**
మండల కేంద్రం భట్టిప్రోలు లోని అదే పల్లి గ్రామంలో ఏపీ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రామ మందిరం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యశాల ఇన్చార్జి డాక్టర్ నాగసుధ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అంటు వ్యాధులు మలేరియా డెంగ్యూ వైరల్ వ్యాధులు వ్యాప్స్ ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కాలంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ శిబిరంలో సుమారు 176 మంది పరీక్షించి సీజనల్ మరియు సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ జి విజితేంద్ర, ఎం ఎన్ ఓ ప్రసాద్ రావు, ఆశా కార్యకర్త కే రమణ, సోషల్ వర్కర్ వి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలసిన పలువురు అధికారులు

**పలమనేరు సెప్టెంబరు 30,(పెన్ పవర్):**



సాధారణ బదిలీల్లో భాగం గా పలమనేరుకు బదిలీపై వచ్చి విధులు చేపట్టిన పలు వురు అధికారులు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈమేరకు పలమనేరు ఎక్సైజ్ సీఐగా విధుల్లో చేరిన భాగ్యలక్ష్మి,సబ్ రిజిస్టర్ గా విధుల్లో చేరిన సుబ్రహ్మణ్యం, పలమనేరు డిప్యూటీ తహ సిల్దార్ గా విధుల్లో చేరిన అనిల్ కుమార్ తదితరులు ఎమ్మెల్యేను కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు అధికారసిబ్బంది పాల్గొన్నారు.

## దర్శి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గా కె శ్రీనివాసరావు



**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 30**

దర్శి ప్రొహిబిషన్ -ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న బి సుందర రామయ్య డిస్టలరి కి బదిలీ పై వెళ్లగా మార్కాపురంలో పనిచేస్తున్న కె శ్రీనివాసరావు ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది అభినందించారు.

## కనిగిరి ఆర్డీవో గా కేశవర్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

కనిగిరి నూతన ఆర్డీవో గా కేశవర్ధన్ రెడ్డి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి డివిజన్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అనధికార లేవట్లపై తగు చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈసందర్భంగా గత ఆర్డీవో జాన్ ఇర్విన్ నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన కేశవర్ధన్ రెడ్డికి మొక్కను బహుకరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకట్ రెడ్డి తదితర టీడీపీ శ్రేణులు నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన కేశవర్ధన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుంకి ఏనుగులు, గంగన్న శిరస్సు ప్రాజెక్టులపై జాప్యం వద్దు

### ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు సెప్టెంబరు 30,(పెన్ పవర్):**

నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే కుంకి ఏనుగుల ప్రాజెక్టు మరియు గంగన్న శిరస్సు ప్రాజెక్టుల అనుమతుల అంశంలో అధికారులు ఏమాత్రం జాప్యం చేయొద్దని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం సాయంత్రం పలమనేరు సబ్ డివిజన్ పరిధిలోని అటవీశాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎఫ్.ఆర్.వో గా బాధ్యతలు చేపట్టిన నారాయణ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.దసరా తర్వాత కుంకి ఏనుగుల ప్రాజెక్టుపై ఓస్పష్టత వచ్చే అవకాశం ఉందని, ఇందుకోసం ఇప్పటికే గుర్తించిన స్థలాన్ని మరియు ప్రాజెక్టుకి అయ్యే అంచనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఇక తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేయనున్న గంగన్న శిరస్సు ప్రాజెక్టు రెండో దశ క్లియరెన్స్ పనులలోను ఏమాత్రం అశ్రద్ధ వహించొద్దని త్వరితగతిన ప్రాజెక్టుల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సురేంద్ర ఎఫ్.బి.వో లు ఉన్నారు.

## దశరా మహోత్సవ ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కి అందించిన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం ఈఓ.

**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు అక్టోబర్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు దసరా మహోత్సవ ఆహ్వాన పత్రికను మరియు అమ్మ వారి ప్రసాదం ను సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఏ ఎస్ వారికి అందజేసి దసరా మహోత్సవం లో పాల్గొన వలసిందిగా కోరిన బోయకొండ ఈఓ ఏకాంబరం. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ బి.పుల్లయ్య లకు ఆహ్వాన పత్రికలను అమ్మ వారి ప్రసాదం ను అందజేసి దసరా ఉత్సవాల్లో పాల్గొనవలసిందిగా కోరారు ఈఓ.



# ఎస్సీ, ఎస్టీల గ్రామాలకు స్మశాన భూములు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 30**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ ను అభ్యర్థించారు. 145 అర్జీలు నమోదయ్యాయి తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిలో కొన్నిటిని పరిశీలన మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన భూములు కావాలంటూ ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలపై జిల్లా కలెక్టర్ స్పందించారు స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు ప్రభుత్వ పోరంబోకు భూములను గుర్తించాలని అలాంటి భూములు లేని పక్షంలో వాగు పోరంబోకు భూములను అధికారులు చూపాలన్నారు. వాగు పోరంబోకు భూములను అధికారికంగా ఇవ్వడం కుదరని నేపథ్యంలో పరివాహక ప్రాంతం వద్ద భూమిని కేటాయించిన తదుపరి అడంగులలో నమోదు చేయాలన్నారు ముఖ్యంగా ఎస్టీలకు రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.



ఆధార్ కార్డు లేకుంటే వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి వెను వెంటనే ఆధార్ కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గడువు దాటిన అర్జీలు జిల్లాలో ఉండరాదని హెచ్చరించారు. నాణ్యతతో పరిష్కరించక పోవడంతోనే 41అర్జీలు



పునరావృతం అయ్యాయన్నారు. నిర్లిప్తత వీడాలని ఆయన సూచించారు. అక్టోబర్ ఒకటో తేదీన మంగళవారం ఉదయం పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఐదున్నర గంటలకే సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు క్షేత్ర పరిశీలన చెయ్యాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# తాగి డ్రైవ్ చేస్తే.. తాటతీస్తా ఎస్సై జి.కోటయ్య







**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మద్యం సేవించి ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తే తాటతీస్తామని ఎస్ఐ జి. కోటయ్య వాహనదారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక మండల పరిధిలోని పెద్ద అలవలపాడు గ్రామంలో కనిగిరి కందుకూరు ప్రధాన రహదారిలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు , డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేయడం వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని చెప్పారు. నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. యువత మద్యం మత్తులో ఇష్టానుసారంగా డ్రైవింగ్ చేస్తే మాత్రం తాటతీస్తామని హెచ్చరించారు. చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి బయటకు పంపితే మాత్రం బండి సీజ్ చేయడంతో పాటు బండి యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్లపై నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.

### ఈనెల 3వ నుండి 12వ తేదీ వరకు

# దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 30**

మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు దేవస్థానంలో 'దేవి శరన్నవరాత్రి' మహోత్సవాలు అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శక్తివంతమైన నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సర్వ శుభములు కలుగుతాయని



పురాణాలు చెబుతున్నాయని అన్నారు.నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజు అయిన మూడవ తేదీ నుండి 12 వరకు ప్రతిరోజు అమ్మవారికి ప్రీతికరమైన"మంచి ముత్యము"తో అష్టోత్తర శతనామావళితో సామూహిక కుంకుమ పూజలు మరియు బతుకమ్మ పూజలు నిర్వహించబడతాయన్నారు.5వ తేదీ బాలబాలికలచే కోలాట ప్రదర్శన,6న శ్రీ వాసవి అమ్మవారి సంకీర్తనలు,కోలాటం, 7న కుమారి పూజలు, 8న ధనలక్ష్మి అమ్మవారికి ముత్యపు శంఖుతో 150 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజ,9న శ్రీసరస్వతి అమ్మవారికి సామూహిక పూజ, సాయంత్రం సువాసిని- నవదుర్గల పూజా కార్యక్రమం,10న అమ్మవారి ఉత్సవ మూర్తికి నవరస ఫల సహిత పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం, 11న కూచిపూడి- జానపద నృత్య ప్రదర్శన,12న సెమీ పూజ నిర్వహించబడతాయని సాయిబాబా తెలిపారు.ఉత్సవాల సందర్భంగా పది రోజులపాటు మహిళా కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డీప్ ప్రైజులు ఇవ్వబడతాయని తెలిపారు.దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయంలోని వాసవి మరియు పార్వతి అమ్మవార్లను నిత్యం ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు దేవస్థానంలో జరిగే ఈ కార్యక్రమాలను వీక్షించాలని సాయిబాబా కోరారు. సమావేశంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ వాసుదేవ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ ఆకుపాటి

**పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 30**

కనిగిరి నూతన సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన వాసుదేవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి టిడిపి యువ నాయకులు రెండవ ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ .సబ్ రిజిస్టర్ వాసుదేవ రెడ్డి కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మరియు ఆయన మిత్రులు పాల్గొన్నారు.




## హెల్మెట్ తలకు భారం కాదు.. మన ప్రాణానికి రక్షణ

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 30**

వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి. బాపట్ల డిఎస్పి రామాంజనేయులు వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, అలాగే హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు బాపట్ల పట్టణంలో టౌన్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు ప్రాణాలు కోల్పోకూడదని, జిల్లా ఎస్పీ తుషార్ దూడి, ఆదేశాల మేరకు పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని డిఎస్పి తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మహమ్మద్ జాని, రూరల్ సీఐ లు హరికృష్ణ, గంగాధర్, వారి సిబ్బంది ఉన్నారు

# పదవీ విరమణ



**దొనకొండ సెప్టెంబర్ 30 పెన్ పవర్**

కరెంట్ ఆఫీస్ నందు ఈరోజు లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న దోసకాయల చెన్నయ్య, పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమం నందు దొనకొండ ఏఈ. నాగూర్, డివిజనల్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పలమనేరు సెప్టెంబరు 30,(పెన్ పవర్)**

అక్టోబరు నెల మొదటి వారం నుంచి ప్రారంభం కానున్న దసరా ఉత్సవాలకు విచ్చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డిని సోమవారం పలువురు ఆహ్వానించారు. చౌడేపల్లి మండలంలోని ప్రసిద్ధ బోయకొండ గంగమ్మ ఆలయ ఈవో ఏకాంబరం తీర్థ ప్రసాదాలను అందించి ఆహ్వానించారు. అదేవిధంగా వి.కోట మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయ 13వ దసరా వేడుకలకు రావాలని దేవాలయ ధర్మకర్త మండలి సభ్యులు ఆహ్వానించారు. మరోవైపు పలమనేరు మండలం కల్లాడు మరియు తొప్పనపల్లె, గంగవరం మండలం లోని మేలుమాయి మలాలమ్మ దేవి ఆలయ నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయకులు రామచంద్ర నాయుడు,వి.కోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్ తదితరులున్నారు.

## కనిగిరి సబ్ రిజిస్ట్రార్ ను కలిసిన పందిటి హరీష్



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 30**

కనిగిరి సబ్ రిజిస్ట్రార్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వాసుదేవరెడ్డిని సోమవారం పామూరు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పందిటి హరీష్ కనిగిరిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అన్ని వార్డుల అభివృద్దే లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ రఫాని సమస్యలు తన దృష్టికి తేకుండా**

**ఆరోపణలు చేయడం సమంజసం కాదు.. గౌరవ కౌన్సిల్ సభ్యులకు చురకలు అంటించిన మున్సిపల్ చైర్మన్**

**ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో పట్టణ అభివృద్ధి చేసుకుందాం..**











**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30**

అన్ని వార్డుల అభివృద్దే తన లక్ష్యమని, టీడీపీ, వైసీపీ వార్డులన్న వివక్ష చూపనని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఎజెండా చదవటానికి ముందుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, ఇతర అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పలువురు కౌన్సిలర్లు అడిగిన ప్రశ్నలకు చైర్మన్ సమాధానం ఇస్తూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు త్వరలో మున్సిపాలిటీ వివిధ పనులకు నిధులు మంజూరు చేయిస్తారని, అన్ని వార్డుల్లోనూ వివక్షకు తావులేకుండా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమేనని,

అటువంటి తప్పులు పునారావృతం కాకుండా రానున్న రోజుల్లో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఇదే సమయంలో సీనియర్ కౌన్సిలర్ అయిన పార్వతి, తన వార్డులో లక్ష రూపాయలు పని చేయించలేకపోయానని ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తన దృష్టికి తీసుకురాకుండా సమస్యలు పరిష్కారం చేయలేదని సమావేశంలో మాట్లాడితే ఎట్లాగని ఇదే విధంగా కొంతమంది గౌరవ కౌన్సిల్ సభ్యులు వారి సమస్యలను తన దృష్టికి తెకుండాసమావేశంలో మాట్లాడడం సమంజసం కాదని తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం చేసేందుకు తాను ఎప్పుడు కృషి చేస్తానని. విలీన గ్రామాల్లో సైతం అభివృద్ధికి ప్రణాళకలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు, అన్ని వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు మున్సిపల్ కమిషనర్, శానిటరీ సిబ్బందితో పర్యటించి ఆయా వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తామన్నారు. చైర్మన్ మాట్లాడుతున్న క్రమంలోనే పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి శూన్యమని, ఒక్క పని కూడా చేయలేదని అడ్డు తగిలారు. ఇందుకు చైర్మన్ కల్పించుకొని ప్రతి వార్డు పరిధిలోనూ సూమారు రూ. 40లక్షల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.

**సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ది చూపాలి..**

కౌన్సిలర్లు కునాల ప్రమీల,బేరింగ్ మౌలాలి, యూసుఫ్ అలీ,సుజాత ,శివ కుమారి, బీట్ర రాజేంద్ర పలు సమస్యలను ప్రస్తావించారు. మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలు అపరష్కృతంగా ఉన్నాయని, గతంలోనూ వీటిని ప్రస్తావించినా ఆ సమస్యలు పరిష్కరించలేదని ఆరోపించారు. కళామందిర్ సెంటర్‌లో ఉన్న మున్సిపల్ షాపుల అద్దెలు వసూలు చేయటం లేదని ఇందు వల్ల మున్సిపల్ ఆదాయం కోల్పొతున్నామని పేర్కొన్నారు. పట్టణంలో సుమారు ఆరువేల అక్రమ కుళాయిలు ఉన్నాయని, వాటిని క్రమబద్దీకరిస్తే మున్సిపాలిటీ ఆదాయం పెరుగుతుందని గతంలో పలుమార్లు ప్రస్తావించినా పట్టించుకోలేదన్నారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, తనకు కుక్క కరిస్తే లక్షలు వెచ్చించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగింపు ఒక్క కేబీ రోడ్డుకే పరిమితమా.. లేక పట్టణంలో ఉన్న ఆక్రమణలు అన్ని తొలగిస్తారా అని ప్రశ్నించారు. గతంలో పనిచేసిన కొంతమంది మున్సిపల్ ఉద్యోగులు లక్షల రూపాయాల అవినీతికి పాల్పడ్డారని, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఇటువంటి ఉద్యోగుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 12 వార్డు కౌన్సిలర్ తన వార్డులో అభివృద్ధి కరువైందని, కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఉన్నామని ఆరోపించారు. 11వ వార్డు కౌన్సిలర్ మాధవిరెడ్డి తమ వార్డు పరిధిలో కోతుల బెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. 32వార్డు కౌన్సిలర్ 52 ఎకరాలకు వెళ్లే దారిలో రోడ్డు అధ్యాన్నంగా ఉందని, కోంఢ్రుపాడులో నూ ఇదే పరిస్తితి ఉందని తెలిపారు. 29వ వార్డు కౌన్సిలర్ ఈసఫ్ అలీ తన వార్డు పరిధిలో ఖాళీ స్థలాలలో పిచ్చికంప పెరిగి ప్రజలకు ఇబ్బందిగా ఉందన్నారు. 22వార్డులో పారిశుధ్యం మెరుగుపరచాలని, పారిశుధ్య సిబ్బందిని పెంచాలని ఆ వార్డు కౌన్సిలర్ కోరారు.

**కుక్కల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ...**

పలువురు అడిగిన ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సమాధానం ఇస్తూ అన్ని మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల సమన్వయంతో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కుక్కల సమస్యల రాష్ట్ర వ్యాప్తంగా ఉందని, ఇదే విషయంపై చర్చ జరుగుతుందన్నారు. చిలకలూరిపేట పట్టణంలో వాటి నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించనున్నామని వెల్లడించారు.కుక్కలకు సంతాన నిరోదక చికిత్సలు చేయటానికి వైద్యులను సంప్రదించామన్నారు. కుళాయిల క్రమబద్దీకరణకు, షాపుల అద్దే వసూలు విషయంలో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆక్రమణ తొలగింపు పట్టణంలోని ప్రాంతాలలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలే ఆక్రమణలను స్వచ్ఛంధంగా తొలగించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి ఉమర్ మృతి..

**నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్**





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30**

రాత్రి 1.00 గంట సమయంలో రూరల్ మండల పరిధిలో పేట పట్టణం గుర్రాల చావిడికి చెందిన షేక్ ఉమర్ అను అతను, తన స్నేహితుడైన సయ్యద్ సోయమ్ అనువారు కలిసి టిఫిన్ నిమిత్తం బొప్పూడి వైపు వెళుతుండగా మార్గమధ్యలో రిలయన్స్ పెట్రోల్ బంకు సమీపానికి వెళ్ళుసరికి అదే సమయంలో ఒంగోలు వైపు నుండి గుంటూరు వైపు వెళుతున్న కారు డ్రైవర్ కారును అతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి డివైడర్ ను దాటి ఉమర్ నడుపుతున్న స్కూటీని గుద్దగా ఉమర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు అతని స్నేహితుడు ను లలిత హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగా అక్కడ ట్రీట్మెంట్ పొందుతున్నట్లు ఉమర్ తండ్రి అయిన షేక్ ఖయ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పట్టణంలోని గుర్రాలు చావడి కి వైసిపి నాయకుడు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ షేక్ ఖయ్యూం కుమారుడు (సయ్యద్ హిదాయితుల్లామేనల్లుడు) ఇంజనీరింగ్ విద్యార్థి షేక్ ఉమర్ ఆదివారం రాత్రి జరిగిన బైక్ యాక్సిడెంట్ లో దుర్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి బౌతిక కాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులని పరామర్శించారు.ఇది చాలా దురదృష్టకర సంఘటన అని, విధిరాత ని మనం ఏం మార్చలేమని ధైర్యంగా ఉండాలన్నారు , వారివెంట వైసిపి నేతలు సయ్యద్ బషీర్ , హిదాయితుల్లా , సయ్యద్ జమీర్ , ఏ వి యం సుభానీ ,అబ్దుల్లా , సాతులూరి కోటి ,షేక్ జిలానీ (యూత్),షేక్ కరిముల్లా , హామద్ , మహబుల్లా , అజీజ్ తదితరులున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30:**

కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల ప్రక్రియకు చిలకలూరిపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు శ్రీకారం చుట్టారు. కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎంపిక చేసిన నేపథ్యంలో, వారి ప్రతినిధులుగా చిలకలూరిపేట నియోజకవర్గానికి పాలడగు సురేంద్ర, పాలడుగు ప్రణీత్ లను నియమించడం జరిగింది. పార్టీ నేతలతో సదరు ప్రతినిధులు సమావేశమై, రానున్న ఓటరు నమోదు ప్రక్రియను ఎలా చేపట్టాలి అనే విషయంపై చర్చించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్, కామినేని సాయి బాబు, క్లస్టర్ ఇన్చార్జిలు మద్దిబోయిన శివ, జంగా వినాయకరావు, ముల్లా కరిముల్లా, కందుల రమణ, మురకొండ మల్లిబాబు,అజహరుద్దీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ 100 రోజుల పాలనకు 100 మార్కులు

**గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు -గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్రపంచ రికార్డ్**

**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి...**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30:**

గ్రామాల భవిష్యత్తు కీర్తిని, కొండంత ఆశయ దీప్తితో ముందుకు తీసుకెళ్లి గ్రామ స్వపరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ను అగ్రగామిగా నిలపాలన్నదే ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లక్ష్యమని ఆ దిశగానే 100 రోజుల పాలన కొనసాగిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గ్రామాలు పచ్చగా ఉంటేనే దేశం కళకళలాడుతుందంటారు జాతిపిత మహాత్మా గాంధీ. ఆ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం కోసం పవన్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి శాఖ బలంగా అడుగులు వేస్తోందని వెల్లడించారు. . పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారన్నారు

**100 రోజుల పాలనలో పంచాయతీలకు పునరుజ్జీవం**

ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పం, చిత్తశుద్ది ఉంటే వారి అభ్యున్నతి సుసాధ్యమని పవన్‌కళ్యాణ్ నిరూపించారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన 100 రోజులలోపే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల నిర్వహణ ప్రపంచ రికార్డు సాధించిందన్నారు. ఆగస్టు 23వ తేదీన 'స్వర్ణ గ్రామ పంచాయతీ' పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించారని గుర్తు చేశారు. 100 రోజుల పాలనలో పంచాయతీలకు పవన్ కళ్యాణ్ పునరుజ్జీవం కల్పించారని పేర్కొన్నారు. . 15వ ఆర్థిక సంఘం నిధులు.. రూ.998.62 కోట్లు విడుదల చేశారని, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల వ్యపరిమితిని గణనీయంగా పెంచి, వాటిని ఘనంగా నిర్వహించేలా తోడ్పాటు అందించారన్నారు. . ఉపాధి కూలీలకు గత ప్రభుత్వం వేతనాలు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వంల అధికారంలోకి వచ్చాక రూ.2,081 కోట్లు బకాయిలు చెల్లించారని గుర్తు చేశారు. పవన్. బాధితులకు తన సొంత నిధులను విరాళంగా ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 50% పచ్చదనం ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమం, చెత్త నుండి సంపద సృష్టించాలనే బృహత్తర ఆలోచన ఇలా ఎన్నో సంస్కరణలతో పాలన సాగిస్తున్న పవన్ కళ్యాణ్ 100 రోజుల్లో ప్రజల నుంచి 100 మార్కులు సాధించారని వెల్లడించారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30:**

గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లా మరియు ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం చిలకలూరిపేట పట్టణంలోని నిఖిల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు సదస్సును నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న లా కళాశాలకు చెందిన ప్రతినిధులు నూతన చట్టాలు, గృహహింస, బాలికలపై అత్యాచారాలు, సైబర్ క్రైమ్ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపల్ చిట్టినేని సుధాకర్ బాబు, ప్రతినిధులు త్రిపురం సురేంద్ర ప్రసాద్ (నాని), కే పుల్లారావు, సయ్యద్ షుక్రియ, రోషిని, లహరి, గీతిక, లీలా పవన్, రామకృష్ణ, శ్రీకాంత్, దేవకుమార్, హరి, ప్రకాష్, సింధు, విజయ్, నిఖిల డిగ్రీ కళాశాల అధ్యాపకులు టి శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ ఇన్ ఛార్జ బొంతా భగత్ సింగ్, చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శి ఎం నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎం సాయి నాయక్,నాయకులు గోపి, సాహిత్ , కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబాలెం ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య

**దొనకొండ సెప్టెంబర్ 30 పెన్ పవర్**

మండల సి.పి.ఐ .ఎం. పార్టీ ఆధ్వర్యంలో దొనకొండ గ్రామ పంచాయతీ ఎర్రబాలెం మంచినీటిసమస్య కొరకు ధర్నా చేయటం జరిగింది తదుపరి ఎంపీడీవో గారికి నిటి సమస్య త్వరగా పరిష్కరించాలని అర్జీ ఇవ్వటం జరిగినదిఎర్రబాలెం క్రిస్టియన్ పాలెం నందు త్రాగునీరు వాడకం నీరు పశువులు సంబంధించి గంత గత కొంతకాలం నుండి నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు గతంలో ఎన్.ఏ.పి. జి.యస్.యల.ఆర్ ట్యాంకులకు త్రాగునీరు వచ్చేది కానీ ఇప్పుడు ఆ ట్యాంకు వచ్చే పైప్ లైన్ కట్ చేసి వాడినది అయితే గతంలో ఎస్సీ కాలనీ ఇళ్లల్లో బజారులు పంపులు నందు వాటర్ లైన్ ఉన్నాయి గత పది నెలల కిందట మంచినీటి పైప్ లైన్స్ గ్రామపంచాయతీలో వారు తొలగించి సైడ్ కాలవలు నిర్మించారు అయితే ఇప్పుడు ఎస్సీ పాలెం మొత్తం కొంతమంది ఇళ్లల్లో ఉన్న బోరు వద్ద బతిమిలాడుకొని నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. 2. ఎర్రబాలెం గ్రామంలో గత 40 రోజుల నుండి డి బోర్ చెడిపోయి దీనివలన గ్రామ ప్రజలందరూ నీటి వసతి లేక ఇబ్బంది పడుతున్నారు గతంలో వేయబడిన చేతి బోరు పంపులు పనిచేయటం లేదు .3.సాయి కృష్ణ నగర్ నందు త్రాగునీరు చేతిపంపుల రిపేర్లు తో ఇబ్బంది పడుతున్నాము కనుక ఈ సమస్యను మంచినీటి సమస్యను ఎర్రబాలెం మూడు ప్రాంతాల్లోని నీటి సమస్యను త్రాగునీరు సమస్యను వెంటనే తీర్చవలసిందిగా దొనకొండ మండల ఎంపీ.డీ.వో గారికి ఆఫీస్ నందు సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు ఎంపీడీవో గారికి ఎర్రబాలెం గ్రామ ప్రజలతో కలిపి అర్జీ ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో దొనకొండ మండలం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్ణ




హనుమయ్య, కొండ ఫ్యాన్సీస్, ఎర్రగుంట్ల ప్రభాకర్, సుధాకర్, ఎర్రబాలెం గ్రామస్తులు గుడిమెట్ల దావీదు, కొండా గురవయ్య, అల్లూరయ్య, ఇమాన్యులు, జమ్మలమూడి రమేష్ బాబు, జమ్మలమూడి నేలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని గ్రామీణ యువతకు మరియు మహిళలకు ఉపాది దిశగా చర్యలు చేపట్టేందుకు కృషి -జిల్లా కలెక్టర్






**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

గ్రామాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని గ్రామీణ యువతకు మరియు మహిళలకు ఉపాది దిశగా చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో గ్రామీణ పారిశ్రామిక పార్కులు ఏర్పాటుకు ఛత్తీస్ ఘడ్ బృందంనకు చెందిన ప్రకార్ అడ్లె, సయ్యద్ పరవేష్, దేవేంద్ర సింగ్, పరిశ్రమల శాఖ డి డి జవహర్ బాబు తో కలసి జిల్లాలో వ్యవసాయ అనుబంధల శాఖల ద్వారా గ్రామీణ వనరులను సద్వినియోగం చేసుకొని ఉపాది అవకాశాలు ఏర్పాటుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని కమ్యూనిటీ నేతృత్వంలో స్వయం సహాయక మహిళలకు మరియు గ్రామీణ యువతకు ఉపాదిని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద చిత్తూరు, అల్లూరి సీతారామరాజు, కోనసీమ జిల్లాలను ఎంపిక చేసిందని ఇందులో భాగంగా ఛత్తీస్ ఘడ్ బృందంతో అధ్యయనం చేయించేందుకు నిర్ణయించిందని, జిల్లాలో పాడి పరిశ్రమ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాది అవకాశాలు ఏర్పరిచేందుకు జిల్లాలో గల వనరులు తదితర అంశాలపై చర్చించి క్షేత్ర స్థాయిలో బృందం పర్యటించిన అనంతరం ప్రభుత్వానికి నివేదికను అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భాగంగా వ్యవసాయ అనుబంద శాఖల అధికారులు వారి శాఖలకు సంబందించి వ్యవసాయ రంగంలో వరి, వేరుశెనగ, చెరకు సాగు కలదని ఉద్యానవన శాఖకు సంబందించి మామిడి సాగు జిల్లాలో ఎక్కువగా కలదని, తరువాత టమోటా, ఆలూ సాగు కలదని, కుప్పంలో పండ్లు కూరగాయల సాగు ఎక్కువగా ఉంటుందని, పాడి పరిశ్రమకు సంబందించి పాల ఉత్పత్తి ద్వారా ఎక్కువ మంది రైతులు జీవనాధారం చేసుకుని ఉన్నారని, పౌల్ట్రీ పరిశ్రమలు కూడా కలదని, పట్టు పరిశ్రమలకు సంబందించి మల్బరీ సాగు కూడా పలమనేరు, వి. కోట నందు కలదని, చేనేత పరిశ్రమ నగరి నందు విస్తరించిందని సంబందిత అధికారులు బృందానికి వివరించారు. వీటి ఆధారితంగా గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు కల అవకాశాలపై ఛత్తీస్ ఘడ్ బృందం రెండు విభాగాలుగా సంబందిత శాఖ అధికారులతో మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించనున్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, జెడ్ పి సి ఈ ఓ రవి కుమార్ నాయుడు, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళికృష్ణ, మధుసూధన రెడ్డి, డా. ప్రభాకర్, డి పి ఓ లక్ష్మి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పించన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు

*తొలిరోజే 95 శాతం పంపిణీ చేయాలని*

*లక్ష్యం : మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు*


**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30**



సామాజిక పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు, ఒకటోతేదీనే 95శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించినట్లు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో 11,108 మంది లబ్దిదారులకు రూ. 4కోట్ల, 73 లక్షల 17వేలు అందజేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు పింఛన్లు పంపిణీ చేయలేని పక్షంలో రెండో రోజు వాటిని లబ్దిదారులకు అందజేయటం జరుగుతుందని వెల్లడించారు. పారిశుధ్య సిబ్బంది కోసం వీల్‌బారెల్స్ 40 కొనుగోలు: ఎమ్మెల్యే ప్రత్తిపాటి చేతుల మీదుగా పంపిణీ పట్టణ పారిశుధ్య మెరుగుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే పారిశుధ్య సిబ్బంది కోసం వీల్‌బారెల్స్ 40 కొనుగోలు చేసినట్లు వీటిని అక్టోబర్ రెండో తేదీ గాంధీ జయంతి సందర్బంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అందజేయనున్నట్లు వెల్లడించారు.

## విజయవాడ వరద బాధితులకు 25 లక్షల రూపాయలు విరాళం





**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

విజయవాడ వరద బాధితులకు అండగా బెంగుళూరు తెలుగు ఫోరం 25 లక్షల రూపాయలు చెక్కును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అందిస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ క్లస్టర్ ఇంచార్జ్ ఎం.ఆర్.సి. మోహన్ నాయుడు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి ఈరోజు వరద బాధితులకు తోడుగా ప్రభుత్వానికి అండగా నిలిచిన ఎం.ఆర్.సి. మోహన్ నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐ ఏ ఎస్. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, డిఆర్ఓ బి.పుల్లయ్య లు ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌లో 12 వినతులు..



**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్) కార్యక్రమంలో 12 ఫిర్యాదులు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలపై నగర ప్రజలు అర్జీలు సమర్పించారు. అర్జీల పరిష్కారంపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో కమిషనర్ చర్చించారు. ఫిర్యాదులు, వినతులకు సంబంధించి సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలన్నారు. అనంతరం గత వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల పరిష్కారంపై సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ -8, రెవెన్యూ -2, ప్రజారోగ్య విభాగం -1, ప్రధాన కార్యాలయం -1 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ. ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్. అండర్ 14 క్రికెట్ సెలక్షన్ కార్యక్రమం లో పాల్గొన్న టిడిపి నాయకులు వి.కె.

**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

చిత్తూరు నగరంలో స్థానిక మెకానికల్ గ్రౌండ్ నందు జరుగుతున్న ఎస్.జి.ఎఫ్. అండర్ 14 క్రికెట్ సెలక్షన్ కార్యక్రమానికి సీనియర్ నాయకులు చెరుకూరి వసంత కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మనోధైర్యం నింపి చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని తెలియజేసి ఎల్లవేళలా సహాయ సహకారాలకు వారికి అందుబాటులో ఉంటారని ఆర్గనైజర్స్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ ప్లేయర్స్ మరియు కోచ్ పాల్గొనడం జరిగింది.







# విజయం విద్యా సంస్థల ఔదార్యం

### విజయవాడ వరద బాధితులకు రూ 10 లక్షల ఆర్థిక సహాయం

### నగదు చెక్కు, కాణిపాకం వరసిద్ధిని లడ్డు ప్రసాదం ముఖ్యమంత్రికి అందజేత





**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

చిత్తూరు నగరంలోని విజయం విద్యా సంస్థలు తమ ఔదార్యాన్ని చాటుకున్నాయి. ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల్లో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులను తమ వంతుగా ఆదుకునే చర్యలో భాగంగా విజయం విద్యా సంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల ద్వారా రూ 10,00,116/- మేర నగదును సేకరించారు. ఈ క్రమంలో సంబంధిత నగదు చెక్కును విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎం తేజోమూర్తి, ఆయన సతీమణి, విజయం విద్యా సంస్థల అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శైలజమూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సోమవారం ఉదయం విజయవాడలో కలిసి అందజేశారు. అనంతరం ఇటీవల ముగిసిన కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన వేలం పాటలో రూ 4.25 లక్షలకు దక్కించుకున్న 21 కేజీల బరువున్న లడ్డును సైతం తేజోమూర్తి దంపతులు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ తో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు మెండుగా ఉంటూ, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని, రాజధాని అమరావతి నిర్మాణంలో ఎటువంటి విఘ్నాలు కలగకుండా చూడాలని స్వామివారిని వేడుకుంటూ ... గణనాధుని లడ్డు ప్రసాదాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేసినట్లు వెల్లడించారు. కాగా ఈ కార్యక్రమంలో విజయం విద్యా సంస్థల ఏవో రాజగోపాల్, లైజనింగ్ ఆఫీసర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైన వేద స్కూల్ విద్యార్థి




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 30**

స్థానిక వేద స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో టెన్నిస్ బాల్, క్రికెట్ కు ఎంపికయ్యారు. ఈ పోటీలు సెప్టెంబర్ 21, 22 తేదీలలో నెల్లూరు ఎం.బి. ఆర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగిన వివిధ క్రీడలలో వేద విద్యార్థులు పాల్గొన్నారు. పి .దేవ విజయరాజ్, తొమ్మిదవ తరగతి అండర్ 17 ఎంపికయ్యారు. తమిళనాడులో జరిగే పోటీలకు సిద్ధమవుతున్నారు. అలాగే బాస్కెట్ బాల్ అండర్ 17 విభాగంలో కె .ప్రభాకర్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో అండర్ 17 విభాగంలో ఎంపికయ్యారు. తనుశ్రీ కరాటే అండర్ 17 బాలికల విభాగంలో అలాగే జిల్లా స్థాయిలో వాలీబాల్ అండర్ 14 విభాగం, అండర్ 17 విభాగంలో ఏసుబాబు, రామ్ మరియు లక్ష్మణ్, సుగుణ విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారు. చెస్ లో శశికాంత్, రన్నింగ్ లో దిల్ అఫ్రోజ్ మరియు కీర్తన ఎంపికయ్యారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీ స్వరూప విద్యతోపాటు క్రీడలలో విద్యార్థులు అందరు రాణిస్తున్నందుకు అభినందించారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్. సత్యదీప్తి విద్యార్థులను ఉద్దేశించి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యంతో పాటు పోటీ తత్వం అలవడుతుందని చెప్పారు. విద్యతోపాటు క్రీడలు కూడా ప్రాధాన్యత ఉండాలని విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధిని సాధిస్తారని తెలియజేస్తూ విజయానికి కారుకులైన విద్యార్థుల తల్లిదండ్రులకు, వ్యాయామ ఉపాధ్యాయులు పి మనోహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇన్చార్జ్ శ్రీలక్ష్మి ,ఆపరేషన్ హెడ్ జోసఫ్ , టీనా విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# ఒకే రకమైన పనికి -ఒకే వేతనం ఇవ్వాలి

### -ధర్నాలో వాడ గంగరాజు డిమాండ్

**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**




ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న వివిధ రకాల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, గౌరవ వేతనం తీసుకుంటున్న ఉద్యోగులు, డైలీ వేజ్, పార్ట్ టైం, కంటెంజెంట్ తదితర కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్ వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా అధ్యక్షుడు వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థల్లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న వారందరికీ ఎం.టి.ఎస్. అమలు చేయాలని, అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసి వారి కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులు రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల కు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమా అమలు చేసి కారుణ్య నియామకాలు ఇవ్వాలన్నారు. అలాగే నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష తదితర అన్ని ప్రభుత్వ పథకాల్లోనే ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, డి.ఎ కల్పించాలని, ఇఎస్ఐ పిఎఫ్, వర్తింప చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2014 తర్వాత జాయిన్ అయిన వారిని మూడు లేదా ఐదు సంవత్సరాలు సర్వీస్ ఎప్పుడు పూర్తి అయితే అప్పుడు రెగ్యులర్ చేసే విధంగా నిర్దిష్ట విధానాన్ని వెంటనే ప్రకటించాలని, 2014 లోగా జాయిన్ అయిన వారందరినీ వెంటనే రెగ్యులర్ చేసి ఉత్తరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందరికీ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా గ్రాస్ శాలరీ చెల్లించాలని, ప్రతినెల మొదటి వారంలో జీతాలు ఇవ్వాలని, వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంగా, నలిని తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఏఎస్ఐ, రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్‌లకు ఐ.డి.ఆర్.ఎఫ్. ఫండ్ నుండి రూ.1,30,000

### చెక్కులను అందించిన జిల్లా ఎస్పీ





**చిత్తూరు, సెప్టెంబర్ 30 పెన్ పవర్**

చిత్తూరు జిల్లా, పెనుమూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 19-09-2024 వ తేదీన అనారోగ్యం కారణంగా మరణించిన ఏ.ఎస్.ఐ. 2872 యు.సూరి బాబు సతీమణి శ్రీమతి సుజాత కి ఈరోజు సోమవారం ఐ.డి.ఆర్.ఎఫ్. ఫండ్ నుండి రూ.1,00,000 చెక్కును మరియు సాయుధ దళం లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ 24-09-24 వ తేదీన విధులు ముగించుకొని ఇంటికి వెళుతున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలుకు తీవ్ర గాయం అయ్యి వేలూరు సి.ఎం.సి. హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఓం ప్రకాష్ కి ఈరోజు సోమవారం ఐ.డి.ఆర్.ఎఫ్. ఫండ్ నుండి రూ.30,000 చెక్కును ఎస్పీ ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు సమక్షంలో అతని తమ్ముడికి జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు ఐపీఎస్ చిత్తూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ బాదితుల కుటుంబాలకు భరోసా ఇస్తూ, పోలీస్ డిపార్టుమెంట్ తరఫున వారికి అన్ని విధాల సహాయం అందిస్తామని తెలిపారు. అదనంగా, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అందించే అన్ని న్యాయమైన సౌకర్యాలు, ఫలితాలు కూడా సమర్థవంతంగా పొందేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.